# ప్రత్యక్ష సాక్షి

తెలుగు దినపత్రిక

RNI No.APTEL/2011/38267



**విలేకరులు కావలెను**

ప్రత్యక్ష సాక్షి దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ ప్రాంతంలోని అన్ని జిల్లాలు మరియు నియోజకవర్గాల నుంచి పనిచేయుటకు విలేకరులు కావలెను. ప్రశ్నించే తత్వంతో పాటు నిజాన్ని నిర్భయంగా రాయగలిగే సత్తా ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

సంప్రదించండి : సెల్ : 99892 88546



సంపుటి : 16 సంచిక : 044 శనివారం 22-08-2026

ఎడిటర్ : కందుకూరి పరమేశ్వర్‌రావు, M.A. పేజీలు : 4 వెల : రూ2/-


## కాంగ్రెస్ పార్టీలో కేవలం రేవంత్ రెడ్డిదే నడవదు..

### పిసిసి,ఎఐసిసి హై కమాండ్ పెద్దలు.. టికెట్స్ డిసైడ్ చేస్తారు. సిఎం ను... సుస్మిత పటేల్ కించపరిచేలా మాట్లాడడం మాత్రం తప్పు... రాష్ట్ర ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్..జంగా రాఘవ రెడ్డి



సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

కాంగ్రెస్ పార్టీలో కేవలం ముఖ్య మంత్రిదే నడవదు.. టిక్కెట్లు ఫైనల్ చేసేందుకు ఏఐసిసి.. పిసిసి పెద్దలు ఉంటారని తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. బహిరంగ సమావేశాలలో స్థానికంగా ఉండే ఎమ్మెల్యేలను అక్కడి కార్యకర్తలను ఉత్తేజ పరిచేలా ముఖ్యమంత్రి మాట్లా డుతారని అంత మాత్రాన టికెట్లు కేటాయించినట్లు కాదని అన్నారు.కొండా సుశ్మిత పటేల్ ముఖ్యమంత్రి అవమానపరి చేలా.. మాట్లాడడం తప్పే అన్నారు.రానున్న రోజుల్లో యువకులకు మాత్రమే రాహుల్ గాంధీ టికెట్లు ఇస్తారు. దేశం మొత్తంలో కాంగ్రెస్ పార్టీ ఉంది కాంగ్రెస్ పార్టీలో వ్యక్తులు ముఖ్యం కాదు.. పార్టీ మాత్రమే ముఖ్యం.రేవంత్ రెడ్డి తో పార్టీలోకి చాలామంది టిడిపి వాళ్లు వచ్చారు వచ్చినంత మాత్రాన పచ్చ కాంగ్రెస్ కాదు అన్నారు.కాజీపేట లోని వైయస్సార్ నగర్ ను కబ్జా చేసేందుకు ప్రయత్నించిన ఏ రాజకీయ నాయకులైన చరిత్ర హీనులవుతారు అన్నారు. రానున్న గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో.. తాను మేయర్ బరిలో ఉంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు కట్ల శ్రీనివాసరావు, విక్రమ్, జగదీశ్వర్, విజయ్ కుమార్ సత్యవరం మధుకర్, శోభ రాణి, మరియు తదితరులు పాల్గొన్నారు

## జగిత్యాల జిల్లాలో మంత్రి పొంగులేటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన..



ఎస్వీ రమణ ప్రత్యక్ష సాక్షి జగిత్యాల

జగిత్యాల జిల్లా కేంద్రం లో ని ధరూర్ క్యాంప్ లో ఆరు ప్రభుత్వ కార్యాలయాలకు శంకుస్థాపన చేసిన మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్.. ఈ సందర్భంగా జగిత్యాల, మెట్‌పల్లి ఆర్డీఓ కార్యాలయాలు, భీమారం, ఎండపల్లి తహసీల్దార్ కార్యాలయాలు, మాల్యాల, మెట్‌పల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాలకు నూతన భవనాలు నిర్మించనున్నారు. ధరూర్ క్యాంప్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యే సంజయ్ కుమార్, మేడిపల్లి సత్యం , మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్, నాయకులు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ నూతన భవనాలతో ప్రజలకు మెరుగైన, వేగవంతమైన ప్రభుత్వ సేవలు అందుతాయని మంత్రి పొంగులేటి తెలిపారు.

## కోరుట్లలో మంత్రి పొంగులేటికి శ్రీనివాస్ రెడ్డికి స్వాగతం పలికిన జువ్వాడి బ్రదర్స్..

(ప్రత్యక్ష సాక్షి, కోరుట్ల)

జగిత్యాల జిల్లా పర్యటన సందర్భంగా కోరుట్ల మీదుగా జగిత్యాల వెళ్తున్న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల ఆధ్వర్యంలో మెట్పల్లి మండలం సంస్థాన్ బండలింగాపూర్ గ్రామంలో గల గండి హనుమాన్ దేవస్థానం వద్ద స్వాగతం స్వాగతం పలికి అక్కడినుండి బయలుదేరి కోరుట్ల పట్టణ వెటర్నరీ కళాశాల వద్ద గల దివంగత నేత మాజీ మంత్రి జువ్వాడి రత్నాకర్ రావు విగ్రహానికి మంత్రి శ్రీనివాస్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవ శంకుస్థాపన కోసం జగిత్యాల జిల్లా కేంద్రానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మెట్పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



తిరుమల గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల మున్సిపల్ వైస్ చైర్మన్ షాహిద్, మెట్పల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, పలువురు కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు మార్కెట్ కమిటీ పేస్ చైర్మన్లు డైరెక్టర్లు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థికి జాతీయస్థాయి రాకెట్బాల్ పోటీలకు అర్హత..

ప్రత్యక్ష సాక్షి కరీంనగర్

విద్యార్థులు క్రీడల పట్ల ప్రత్యేక దృష్టి సారించాలని మరియు వివిధ క్రీడల పోటీలలో పాల్గొని వారి యొక్క సామర్థ్యాన్ని పెంపొందించుకోవాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. స్థానిక కొత్త పల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ లో శుక్రవారం పాఠ శాలకు చెందిన విద్యార్థి జాతీయస్థాయి రాకెట్బాల్ పోటీలకు అర్హత సాధించడం పట్ల ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిథిగా హాజరైమాట్లాడారు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన రాకెట్బాల్ పోటీల లో పాల్గొనడమే కాకుండా ప్రతిభను చాటాలని కోరారు. రాష్ట్ర స్థాయిలో నిర్వహిం చిన ఈ పోటీలలో అసమాన ప్రతిభను చాటి త్వరలో నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా గొప్ప విషయమని చెప్పారు.

ఈ క్రమంలో ఇటీవల కాలం లో కరీంనగర్ జిల్లా శివారు లో గల ప్రాంతీయ క్రీడా పాఠశాలలో నిర్వహించిన అంతర్ జిల్లా స్థాయి




పోటీ లలో పాఠశాలకు చెందిన నాగ విగ్నేష్, 9వ తరగతి, అసమాన ప్రతిభను కన బరిచి త్వరలో తమిళనాడు లో నిర్వహించబోయే జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించాడని వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యా యులు, సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నటనా యవనికపై చెరగని సంతకం - షావుకారు జానకి

### కాలం దాటిన కళాతపస్సు: షావుకారు జానకి అపురూప జీవనయానం

భారతీయ చలనచిత్ర యవనికపై సాత్వికాభినయానికి నిలువెత్తు రూపమై, అచ్చ తెనుగుదనానికి జీవద్భాష్యం పలికిన అభినయ విదుషి షావుకారు జానకి భౌతిక నిష్క్రమణతో దక్షిణ భారత వెండితెర స్వర్ణయుగ చరిత్రలో ఒక మహోజ్వల అధ్యాయం పరిసమాప్తమైంది. 2026 ఆగస్టు 21న చెన్నై మహానగరం లోని కావేరి ఆసుపత్రిలో, తొంభై నాలుగేళ్ల నిండు నూరేళ్ల పరిపూర్ణ జీవనాన్ని చాలించి, శుక్రవారం మధ్యాహ్నం 1.59 గంటలకు ఆమె దివంగతులయ్యారు. గత కొంతకాలంగా వయోభారంతో పాటు తీవ్ర శ్వాసకోశ రుగ్మతలతో చికిత్స పొందుతున్న ఆమె తుదిశ్వాస విడిచారని దక్షిణ భారత నటీనటుల సంఘం (నడిగర్ సంగం) అధ్యక్షులు నాజర్ అధికారికంగా ప్రకటించిన క్షణం నుంచి యావత్ భారతీయ సినీ లోకం అశ్రుతర్పణం అర్పిస్తోంది. సాంప్రదాయిక కట్టుబాట్లను అధిగమించి, ఆత్మగౌరవమే ఊపిరిగా ఏడు దశాబ్దాల పాటు తన నిరుపమాన నటనా వైదుష్యంతో ప్రేక్షక హృదయాలను ఏలిన ఈ మహానటి జీవిత ప్రస్థానం మహిళా స్వయంశక్తికి, అకుంఠిత దీక్షకు ఒక తిరుగులేని ప్రతీక.

1931 డిసెంబరు 12న నాటి మద్రాసు ప్రెసిడెన్సీ పరిధిలోని సాంస్కృతిక రాజధాని రాజమండ్రిలో శంకరమంచి వెంకట్రావు, సత్యవతి దంపతులకు జన్మించిన జానకి, బాల్యం నుంచే కళలను శ్వాసించారు. సనాతన సంప్రదాయ బ్రాహ్మణ కుటుంబ నేపథ్యం ఉన్నప్పటికీ, పదకొండేళ్ల ప్రాయంలోనే ఆకాశవాణి మద్రాసు కేంద్రంలో ప్రసారమైన నాటకాల ద్వారా తన మృదుమధుర ఉచ్ఛారణతో శ్రోతలను ఆకట్టుకున్నారు. పద్నాలుగేళ్ల పిన్న వయసులోనే జరిగిన వివాహం, వెనువెంటనే ఎదురైన జీవన సంక్షోభాలు, కుటుంబ పోషణ భారం ఆమెను వెనకడుగు వేయించలేకపోయాయి; బదులుగా ఆమెలోని అంతర్గత ధైర్యాన్ని ఇనుమడింప జేశాయి. జీవన పోరాటంలో భాగంగా రంగస్థలమెక్కి వందలాది నాటక ప్రదర్శనల్లో ప్రధాన పాత్రలు పోషించి, నటనలోని ప్రాథమిక సూత్రాలను, రంగస్థల క్రమశిక్షణను ఔపోసన పట్టారు.

ఆమె జీవితాన్ని శాశ్వతంగా మలుపు తిప్పిన అపురూప ఘట్టం 1950లో ఆవిష్కృతమైంది. దిగ్దర్శకుడు ఎల్.వి. ప్రసాద్ ప్రతిభాపాటవాలను గుర్తించి రూపొందించిన సాంఘిక కళాఖండం 'షావుకారు' చిత్రంలో నటరత్న నందమూరి తారక రామారావు సరసన 'శాంత' పాత్ర ద్వారా ఆమె సినీ రంగప్రవేశం చేశారు. పేదరికంలోనూ ఆత్మగౌరవం వీడని ఆ పల్లెటూరి యువతి పాత్రలో జానకి ఒలికించిన సహజాతీత భావోద్వేగాలు, కరుణారస నిండిన అభినయం సినీ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖితమయ్యాయి. భారతీయ సినీ రంగంలోనే అరుదైన రీతిలో, తొలి చిత్ర నామధేయమే ఆమె అసలు పేరుకు శాశ్వత పూర్వపదంగా స్థిరపడి 'షావుకారు జానకి'గా యావద్భారతానికి సుపరిచితం చేసింది.

ఆ తదనంతరం ఆమె నటన అప్రతిహతంగా సాగింది. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో సుమారు 400కు పైగా చిత్రాలలో విభిన్నమైన పాత్రలను సజీవం చేశారు. తెలుగు నాట 'రోజులు మారాయి'లో భూసంస్కరణల నేపథ్యంలో సాగే రైతు బిడ్డగా, గురజాడ అజరామర సృష్టి 'కన్యాశుల్కం'లో వెంకటేశం తల్లిగా, 'పాండురంగ మహాత్మ్యం'లో పుండరీకుని ఇల్లాలు కుముదగా పవిత్రతను, 'డాక్టర్ చక్రవర్తి'లో అపరిమిత త్యాగశీలతను ప్రదర్శించారు. 'జయం మనదే', 'అక్కాచెల్లెలు', 'బడిపంతులు', 'తాయారమ్మ బంగారయ్య', 'సంసారం ఒక చదరంగం' వంటి కుటుంబ కథా చిత్రాలలో ఆమె ప్రదర్శించిన





హుందాతనం, గృహిణి ఔన్నత్యం, వదిన-అత్త-తల్లి పాత్రల అంతర్గత ఘర్షణ తెలుగు లోగిళ్లలో ఆమెను కుటుంబ సభ్యురాలిగా నిలిపాయి.

తమిళ చిత్రసీమలో ప్రఖ్యాత దర్శకుడు కె. బాలచందర్ కళాసృష్టితో షావుకారు జానకి బంధం సినీ చరిత్రలో ఒక విప్లవాత్మక పరిణామం. విషాదభరిత, సంప్రదాయ పాత్రలకే పరిమితమనే మూస ముద్రను తుడిచిపెడుతూ, 'ఇరుకోడుగల్', 'ఎదిర్ నీచల్', 'భామా విజయం', 'కావియ తలైవి', 'పుతియా పరవై' వంటి చిత్రాల్లో సంక్లిష్ట మానసిక సంఘర్షణలు కలిగిన ఆధునిక మహిళామూర్తులను, స్వతంత్ర భావాలు గల స్త్రీ పాత్రలను ఆమెతో పండించారు. సంభాషణోచ్చారణలో ఆమె చూపే స్పష్టత, నిర్మలమైన కనుబొమ్మల కదలికలతోనే నవరసాలను సమానంగా ప్రతిఫలింపజేసే నటనా లాఘవం అద్వితీయమైనవి. నాలుగు తరాల నటీనటులతో తెరను పంచుకున్న అరుదైన ఘనత ఆమెది. ఎన్టీఆర్, ఏఎన్నార్, ఎంజీఆర్, శివాజీ గణేశన్, డాక్టర్ రాజ్ కుమార్, జెమినీ గణేశన్ మొదలుకొని రజనీకాంత్, కమల్ హాసన్, చిరంజీవి, ఆ తర్వాతి ఆధునిక తరం కథానాయకుల చిత్రాల వరకు ఆమె ప్రయాణం నిరాటంకంగా సాగింది. 2020లో వచ్చిన 'బిస్కోత్' చిత్రం ఆమె నాల్గవ శతాబ్ది (400వ) చిత్రంగా రికార్డు నమోదు చేయగా, తొంభై ఏళ్లు దాటిన తర్వాత కూడా 2023 వరకు ఆమె కెమెరా ముందు నటిస్తూ కళాసేవకే తన జీవితాన్ని అంకితం చేశారు.

ఈ నిరుపమాన కళా తపస్సుకు గుర్తింపుగా భారత ప్రభుత్వం 2022లో దేశ నాలుగో అత్యున్నత పౌర పురస్కారం 'పద్మశ్రీ'తో ఆమెను గౌరవించింది. అలాగే తమిళనాడు ప్రభుత్వ అత్యున్నత 'కలైమామణి' బిరుదు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతిష్టాత్మక 'నంది' పురస్కారాలు, కర్ణాటక ప్రభుత్వ 'రాజ్యోత్సవ అవార్డు', ఫిల్మ్‌ఫేర్ లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్, సైమా (గా××పీూ) జీవిత సాఫల్య పురస్కారాలు ఆమె ప్రతిభకు లభించిన కిరీటాలు. అభినయమంటే ఆడంబరం కాదని, మనసులోని భావాన్ని కంటిచూపుతో, పెదవి కదలికతో అత్యంత సున్నితంగా ప్రసరింప జేయడమేనని నిరూపించిన మహోన్నత కళా తపస్విని షావుకారు జానకి. భౌతికకాయం కాలగర్భంలో కలిసినప్పటికీ, భారతీయ వెండితెరపై ఆమె వేసిన చెరగని ముద్ర, ఆవిష్కరించిన పాత్రోచిత ఔన్నత్యం సినీ రసజ్ఞుల హృదయాలలో అజరామరంగా, చిరంజీవిగా నిలిచి పోతాయి.

రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494

## చీర భరత్ కుమార్‌కు మదర్ తెరిసా అవార్డు..

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ నగరం 40 వ డివిజన్లో లోని ఉరుసు ప్రాంతానికి చెందిన చీర భరత్ కుమార్ సామాజిక సేవలో మరియు జర్నలిజంలో ముందుంటూ ప్రజల సమస్యలపై ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ అనేక సమస్యల పరిష్కారానికి తన కలంతో వార్త కథనాలతో ప్రజలను చైతన్యవంతులను చేస్తూ ప్రభుత్వ అధికారులు చేసే తప్పిదాలను ఎప్పటికప్పుడు వార్త కథనాలతో ఎండగడుతూ ఎంతో మందికి ఆదర్శంగా నిలిచిన ఈ శుభ సందర్భాన వారికి మదర్ తెరిసా, మెగాస్టార్ చిరంజీవి జన్మదినం సందర్భంగా మదర్ థెరిస్సా అవార్డు ను ప్రకటిస్తున్నట్లు నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ వారి సౌజన్యంతో సకల కళా సాంస్కృతిక మండలి ఆధ్వర్యంలో ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని మదర్ తెరిసా మెగాస్టార్ చిరంజీవి జన్మ దినోత్సవ సంబరాలు 2026 నిర్వహిస్తున్నట్లు కార్యక్రమంలో గడ్డం సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు.తేదీ22/08/2026 సాయంత్రం నాలుగు గంటలకు : రాజశ్రీ గార్డెన్, శాంతినగర్, వరంగల్ జిల్లా ఈ అవార్డును ఇస్తున్నట్లు తెలిపారు.



# గర్ల్స్ డిఫెన్స్ & ఐఐటి అకాడమీల పేరుతో జూనియర్ కళాశాలలు

## విద్యాశాఖ అనుమతులు లేకుండా నడుస్తున్న బ్రాంచ్‌లపై ఇంటర్ బోర్డు వెంటనే చర్యలు తీసుకోవాలి : టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్



(ప్రత్యక్ష సాక్షి, హైదరాబాద్)

తెలంగాణ రాష్ట్రంలో కొన్ని విద్యాసంస్థలు గర్ల్స్ డిఫెన్స్ అకాడమీ/ ఐఐటి నీట్ అకా డమీ వంటి పేర్లతో జూని యర్ కళాశాలల తరగతులను నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని టిఎన్ ఎస్ఎఫ్ రాష్ట్ర బాధ్యులు పర్లపల్లి రవీందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ కళాశాలలను నిర్వహించేందుకు తెలం గాణ ఇంటర్మీడియట్ విద్యామండలి నిబంధనల ప్రకారం అవసరమైన అనుమతులు, అఫిలి యేషన్, భవన, భద్రతా మరియు ఇతర తప్పనిసరి అనుమతులు ఉండాల్సిన అవసరం ఉందన్నారు. అయితే కొన్ని ప్రాంతాల్లో ఒక పేరుతో అనుమతి పొంది, మరో పేరుతో లేదా అకా డమీ పేరుతో అదనపు బ్రాంచ్‌లు/క్యాంపస్‌లను నిర్వహిస్తున్నారని ఆయన తెలిపారు. అనుమతి ఒక సంస్థకు లేదా నిర్దిష్ట ప్రాంగ ణానికి మాత్రమే ఉంటే, అదే అనుమతిని ఆధారంగా చేసుకుని ఇతర ప్రదేశాల్లో బ్రాంచ్‌లు నిర్వహించడం నిబంధనలకు విరుద్ధమా కాదా అనే అంశాన్ని ఇంటర్ బోర్డు అధికారులు తక్షణమే పరిశీలించాలి అని డిమాండ్ చేశారు.

# ఏఐటీయూసీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులుగా వైవి రావు , ప్రధాన కార్యదర్శిగా కదారి సునీల్ , వర్కింగ్ ప్రెసిడెంట్ గా పూసల రమేష్ ఏకగ్రీవ ఎన్నిక..



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

పెద్దపల్లి జిల్లా ఏఐటీయూసీ నాలుగవ మహాసభలు సుల్తానాబాద్ యశోద నరహరి ఫంక్షన్ హాల్లో జరిగిన సందర్భంగా జిల్లా నూతన కమిటీ 35 మంది కౌన్సిల్, 17 మంది కార్యవర్గం, 9 ఆఫీస్ బేరర్స్. మొత్తం 35 మందితో జిల్లా నూతన కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ బాలరాజ్ ప్రకటించారు. అధ్యక్షులుగా కామ్రేడ్ వైవి రావు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కడారి సునీల్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ గా పూసల రమేష్ , ఉపాధ్యక్షులుగా కే రాజారత్నం , జూపాక రామచందర్. సహాయ కార్యదర్శులుగా నాంసాని శంకర్ , శనిగరపు చంద్రశేఖర్, నూనేటి రాధమ్మ. కోశాధికారిగా రెడ్డపాక లక్ష్మణ్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని బాలరాజు తెలిపారు. ఈ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి సహకరించిన అందరికీ అభినందనలు నూతనంగా మరొకసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నందుకు కడారి సునీల్ రాష్ట్ర జిల్లా నాయకత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# వయో వృద్ధుల సంక్షేమమే మా లక్ష్యం

## ఇంచార్జ్ సెక్రెటరీ జడ్జి రామలింగం

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

ప్రపంచ వయోవృద్ధల దినోత్సవం సందర్భంగా డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అధారిటీ ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా పరిషత్తు కార్యాలయంలోని వృద్ధుల డే కేర్ సెంటర్ నందు మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డి. ఎల్. ఎస్. ఏ. సెక్రటరీ రామలింగం, మరియు సీనియర్ సిటిజన్స్ ట్రిబ్యునల్ బెంచ్ మెంబర్ డాక్టర్ అనితా రెడ్డి , డి. డబ్ల్యు. ఓ విశ్వజ పాల్గొన్నారు ప్రపంచ వయో వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధుల చట్టాల పై అవగాహన కల్పించారు అనంతరం వారు మాట్లాడుతూ, వయో వృద్ధుల సంక్షేమమే తమ లక్ష్యము అని అలాగే ట్రిబ్యునల్ బెంచ్ వృద్ధులకు ఎంతో ఉపయోగపడుతుంది అన్నారు వివిధ వృద్ధాశ్రమాలలో ఉన్న వారు తమకు ఎవరు లేరని, ఒంటరి వారిమనే దిగులు చెందవద్దని, వృద్ధులకు చేయూత నివ్వడానికి అందరం ఉన్నామని అన్నారు. నేటికాలంలో వయోవృద్ధులను వేధించడం, మరియు నిర్లక్ష్యం చేయడం అనేది ఎక్కువగా జరుగుతుందని ఈ విషయం బయట ప్రపంచానికి చెప్పలేని సమస్యగా రూపుదాల్చిందని ఆవేదన వెలిబుచ్చారు,వయో వృద్ధుల పట్ల సానుభూతి తో కాకుండా సహానుభూతితో చర్యలు అందించాలని కోరారు వేధింపులకు గురైన వయో వృద్ధులు తగు సలహా పునరావాసం




నిమిత్తం 14567 టోల్ ఫ్రీ నంబర్ల లో సంప్రదించాలని కోరారు, పిల్లలకు ఆస్తి తమ తదనంతరం ఏ ఇవ్వాలని, ముందుగా ఇవ్వడం ద్వారా ఎన్నో సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు, తల్లిదండ్రుల పోషణ బాధ్యత కచ్చితంగా పిల్లలదేనని తల్లిదండ్రులను ఇబ్బంది పెడితే చట్ట ప్రకారం శిక్ష తప్పదని అతిథులు అన్నారు, అనంతరం ఈ సందర్భంగా వయో వృద్ధులకు పండ్లు పంపిణీ చేసారు, ఈ కార్యక్రమంలో జడ్జి రామలింగం,డాక్టర్ అనితా రెడ్డి, విశ్వజ, బార్ అసోసియేషన్ సెక్రటరీ, యుగెందర్, దామోదర్, దేవాచారి, శ్రీనివాస్ రావు,డాక్టర్ ఉష, ఉమ, వయోవృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# అమెరికా పర్యటనకు రాజకీయ అడ్డంకులు.. బీజేపీ కుట్రలు ఇక కొనసాగవు..

## యువత భవిష్యత్తు కోసం సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాలను అడ్డుకోవడం దుర్మార్గం...డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

అడిషనల్ కలెక్టర్ గణేష్ ఐఏఎస్ ని దళితుల సమస్యల పై కలిసి మరియు కాంగ్రెస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఎస్సీ సెల్ మీటింగ్ కి ఆహ్వానిం చిన అనంతరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రామకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పెరు మాండ్ల రామకృష్ణ మాట్లాడు తూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు రాజకీయ ప్రేరిత అడ్డంకులు సృష్టించడాన్ని తీవ్రంగా ఖండించారు. తెలం గాణను విద్య, నైపుణ్యాలు, పరిశ్ర మలు, సాంకేతికత, పెట్టుబడుల రంగాల్లో ప్రపంచ స్థాయికి తీసుకెళ్లాలనే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలు చేపడుతు న్నారని ఆయన తెలిపారు. ప్రపంచంలోని ప్రముఖ విశ్వవిద్యాలయాలు, విద్యా సంస్థల్లో అమలవుతున్న ఉత్తమ విధానాలను అధ్యయనం చేసి వాటిని తెలంగాణ విద్యార్థులకు అందించాలనే దృక్పథంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రిని రాజకీయ ప్రయోజనాల కోసం అడ్డుకోవడం దురదృష్టకరమని అన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం తెలంగాణ యువతకు ప్రపంచ స్థాయి విద్య అందించ డం, కొత్త నైపుణ్యాలు సాధించేందుకు అవకాశం కల్పించడం, ప్రపంచంతో పోటీ పడేలా తీర్చిదిద్దడం అని ఆయన పేర్కొన్నారు. అయితే బీజేపీ విద్య, ఉపాధి, అభివృద్ధి వంటి అంశాలపై దృష్టి పెట్టకుండా కులం, మతం ఆధారిత విభజన రాజకీయాలకే ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. విద్యావంతులైన యువత ప్రశ్నిస్తుందని, ప్రభుత్వాల పనితీరును విశ్లేషిస్తుందని, తమ హక్కులు, అవకాశాలు, భవిష్యత్తు గురించి ఆలోచి స్తుందని ఆయన అన్నారు. అందుకే యువతను జ్ఞాన వంతులుగా కాకుండా కుల, మత భావోద్వేగాలకే పరిమితం చేయాలనే రాజకీయ ధోరణి బీజేపీలో కనిపిస్తోందని ఆరోపించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన ద్వారా తెలంగాణ విద్యార్థు లకు ప్రపంచ స్థాయి విద్యా అవకాశాలు తీసుకు. రావాలని ప్రయత్నిస్తే, దానికి రాజకీయ అడ్డంకులు సృష్టించ డం ప్రజల్లో అనుమా నాలకు దారితీస్తోందని ఆయన అన్నారు.రేవంత్ రెడ్డి ప్రపంచాన్ని చూస్తే తెలంగాణ పిల్లలు కూడా ప్రపంచాన్ని చూస్తారు. ఆయన ప్రపంచ స్థాయి విద్యా వ్యవస్థ లను తెలంగాణకు తీసుకువస్తే మన పిల్లల భవిష్యత్తు మారుతుంది. తెలంగాణ యువతకు మంచి విద్య, ఉద్యోగాలు, నైపుణ్యాలు లభిస్తే రాష్ట్రం మరింత అభి వృద్ధి చెందుతుంది. అలాంటి ప్రయత్నాలను



అడ్డుకోవడం అంటే తెలంగాణ భవిష్యత్తును అడ్డుకోవడమే," అని డాక్టర్ రామకృష్ణ అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం రాష్ట్రాల అభివృద్ధికి సహకరించాల్సిన బాధ్యత కలిగి ఉందని ఆయన పేర్కొన్నారు. ఒక ముఖ్యమంత్రి విదేశీ పర్యటన ద్వారా పెట్టు బడులు, విద్యా అవకాశాలు, సాంకేతిక అభివృద్ధి తీసుకు రావాలని ప్రయత్నిస్తే సహకరిం చాల్సింది పోయి అడ్డంకులు సృష్టించడం సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు.ఇది కేవలం రేవంత్ రెడ్డి పర్యటన విషయం కాదు. ఇది తెలంగాణ పిల్లల భవిష్యత్తు విషయం. మన పిల్లలకు ప్రపంచ స్థాయి విద్య, అవకాశాలు, జ్ఞానం అవసరం. కులం, మతం పేరుతో రాజకీయాలు చేసే రోజులు ముగియాలి. తెలంగాణ యువత చదవాలి, ఆలోచిం చాలి, ప్రశ్నించాలి, ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదగాలి," అని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ అన్నారు.బీజేపీ రాజకీయ కుట్రలు, అడ్డంకులు తెలంగాణ రైజింగ్‌ను ఆపలేవని, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ అభివృద్ధి, యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన తెలిపారు."రాజకీయాలు వస్తాయి, పోతాయి. కానీ పిల్లల భవిష్యత్తు శాశ్వతం.ఆ భవిష్య త్తు కోసం సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రతి ప్రయత్నానికి తెలంగాణ ప్రజలు, యువత అండగా నిలవాలి," అని డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ పిలుపునిచ్చారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు ఎస్సీ సెల్ ఆరూరి సాంబయ్య చిరంజీవి రమేష్ అశోక్ కోర్నేల్ వినోద్ డాక్టర్స్ సెల్ శ్రవణ్ లీగల్ సెల్ రాజ్కు మార్ బీసీ సెల్ జగన్ గౌడ్ రాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# కేంద్ర నిధులతో పనులు.. కాంగ్రెస్ నేతల ప్రచారమేంటి?

## తట్టెడు మట్టి పోయని ఎమ్మెల్యే రాష్ట్ర నిధులు తీసుకురావాలి

### బీజేపీ మండల అధ్యక్షుడు అడుప రాజు




ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులను కాంగ్రెస్ పార్టీ నాయకులు తమ ప్రభుత్వ ఘనతగా ప్రచారం చేసుకోవడం సరికాదని బీజేపీ వర్ధన్నపేట మండల అధ్యక్షుడు అడుప రాజు విమర్శించారు. వర్ధన్నపేట మండలంలోని అభివృద్ధి పనులు చేపట్టారని ఆయన తెలిపారు. సొమ్ము ఒకరిది. సోకు మరొకరిది అన్న చందంగా కేంద్ర నిధులతో జరుగుతున్న పనులకు కాంగ్రెస్ నాయకులు క్రెడిట్ తీసుకోవడం ఏమిటని ప్రశ్నించారు.కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే వాటిని వినియోగించుకుని రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలుగా ప్రచారం చేసుకోవడం కాంగ్రెస్ పార్టీ చెప్పే మార్పు ఇదేనా అని అడుప రాజు విమర్శన చేశారు. వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధికి కేంద్ర నిధులతో పాటు రాష్ట్ర నిధులు కూడా తీసుకురావాల్సిన బాధ్యత స్థానిక ప్రజాప్రతినిధులపై ఉందన్నారు.

తట్టెడు మట్టి పోయని ఎమ్మెల్యే దమ్ముంటే రాష్ట్ర నిధులు తీసుకురావాలి కేంద్ర నిధులతో జరుగుతున్న పనులకు కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకోవడం మానుకోవాలి" అని అడుప రాజు అన్నారు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న నిధులు, పథకాల వివరాలను ప్రజలకు తెలియజేస్తూ బీజేపీ శ్రేణులు వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకెళ్తాయని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, జిల్లా కార్యదర్శి రాయపురం కుమారస్వామి, బీజేపీ నాయకులు పెద్దూరి రాజు, దేవేందర్, రాము, సుంకరి బాబు, కార్తీక్, మహంతు హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉనికి చర్ల గ్రామంలో మహంకాళి బోనాలు..

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

హనుమకొండ జిల్లాలోని ఉనికిచెర్ల గ్రామంలో మహంకాళి బోనాల జాతర ఘనంగా శుక్రవారం రోజున నిర్వహించారు నూతనంగా నిర్మించిన ఆలయం ఈరోజు ప్రతి ఇంటి నుండి ఉదయం నుండి సాయంత్రం వరకు బోనాల తో మహిళలు నెత్తిపై బోనం ధరించి తరలి వచ్చి మహంకాళి అమ్మవారికి నైవేద్యాన్ని, చీరలు, ఒడి బియ్యం, కానుకలు సమర్పించి చల్లంగా చూడు మహంకాళి అమ్మ అని వేడుకుంటూ అమ్మవారిని దర్శించుకున్నారు ఈ కార్యక్రమంలో దండు అరుణ కాసర్ల స్వప్న మామిడి స్వాతి గొట్టం మౌనిక మరియు ఉనికి చర్ల మహంకాళి గ్రామ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# తండ్రి లేని విద్యార్థినికి ఆర్థిక సహాయం డాక్టర్ వెంకటరమణ

ప్రత్యక్ష సాక్షి రంగసాయిపేట

వరంగల్ తూర్పు నియోజకవర్గం 23వ డివిజన్ కొత్తవాడకు చెందిన బీజేపీ సీనియర్ కార్యకర్త గాజర్ల విజయ్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించడం జరిగినది. ఈ విషయం తెలుసుకున్న డాక్టర్ వన్నాల వెంకటరమణ వారి కుటుంబాన్ని పరామర్శించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి వారి కూతురు గాజర్ల దేవన్న చదువు నిమిత్తం వాక్ ఫౌండేషన్ ద్వారా 10,000/- రూపాయిల ఆర్థిక సహాయం అందచేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ వన్నాల వెంకటరమణ అనంతరం మాట్లాడుతూ వాక్ ఫౌండేషన్ ద్వారా చేస్తున్న సామాజిక సేవలు, వర్ధన్నపేట మండలంలోని పలు గ్రామాలలో నిరుపేద కుటుంబాలకు ప్రతినెల వారికి బియ్యం పంపిణీ, వైద్య శిబిరాలు, పరీక్షల సమయంలో విద్యార్థులకు పరీక్షకు సంబంధించిన మెటీరియల్ పంపిణీ మరియు నిరుపేద విద్యార్థులకు స్కూలు ఫీజు కొరకు ఆర్థిక సహాయం అందించుట లాంటి సేవ కార్యక్రమాలు చేస్తున్నామని ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ



సభ్యులు రత్నం సతీష్ షా , ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముంద్రాతి వెంకటేశ్వర్లు,మండల అధ్యక్షులు విప్ప సుధాకర్, సీతా నాగరాజు, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు వావిలాల శోభారాణి, మహిళా మోర్చా బిజెపి నాయకురాలు గాజర్ల సుశీల, కె.మౌనిక మరియు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# జీవ ఎరువులు, ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన..



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

మంథని మండలం సూర్యాపల్లి రైతు వేదికలో రైతులకు జీవ ఎరువులు, జీవ నియంత్రణ పద్ధతులు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంటల సాగులో రసాయన ఎరువులు, పురుగుమందుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణహితమైన పద్ధతులను పాటించాల్సిన అవసరాన్ని రైతులకు వివరించారు. ఈ సందర్భంగా పి ఎస్ బి ( ట్రైకోడెర్మా, వేపనూనె అజోల్లా వంటి జీవ ఆధారిత ఉత్పత్తుల ఉపయోగాలు, ప్రయోజనాలను వివరించారు. పి ఎస్ బి ద్వారా నేలలో అందుబాటులో లేని భాస్వరం మొక్కలకు అందుబాటులోకి వస్తుందని, ట్రైకోడెర్మా ద్వారా నేలలోని కొన్ని శిలీంధ్ర సంబంధిత తెగుళ్లను నియంత్రించడంలో సహాయపడుతుందని తెలిపారు. వేపనూనెను సహజ పురుగుల నియంత్రణలో ఉపయోగించవచ్చని, అజోల్లా ద్వారా నేల సారాన్ని పెంపొందించడంతో పాటు పంటలకు పోషకాలు అందించడంలో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. మండల వ్యవసాయ అధికారి డా. నవ్య మాట్లాడుతూ జీవ ఎరువుల వినియోగం వల్ల నేల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు పంటల పెరుగుదల, నాణ్యతకు ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. రైతులు సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటిస్తూ అవసరమైన మేరకు మాత్రమే రసాయనాల వినియోగం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లక్కేపూర్ సర్పంచ్, వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈ ఓ), రైతులు మరియు ఇతర వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# సుల్తానాబాద్ దేవాలయాల్లో ప్రత్యేక వరలక్ష్మి వ్రత పూజలు..



ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణంలోని దేవాలయాల్లో వరలక్ష్మి శుక్రవారం వేడుకల సందర్భంగా భక్తులు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు, పట్టణంలోని శ్రీ శివాలయంలో చైర్మన్ అల్లంకి సత్యనారాయణ, అర్చకులు వల్లకొండ మఠం రమేష్ , శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయంలో చైర్మన్ పల్ల మురళీధర్, అర్చకులు సౌమిత్రి శ్రావణ్ కుమార్, వాసవి మాత దేవాలయంలో చైర్మన్ చకిలం మారుతి , అర్చకులు వల్ల కొండ మఠం మహేష్ , గుడి మిట్టపల్లి శివాలయంలో అర్చకులు పొలాస అశోక్ , శ్రీ సాంబశివ దేవాలయంలో అర్చకులు పారువెల్ల రమేష్ శర్మ దంపతులతో పాటు పలు దేవాలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

# పండూ..నీ పేరెవరు పెట్టారూ!



'పండ్ల మహారాజు మామిడి గారొస్తున్నారహెూ' అంటూ దండోరా వేసే సమయం ఆసన్నమైంది. ఆ రాక కోసం దేశంలోని ప్రజలంతా వేయి కళ్లతో వేచి చూస్తుంటారు. మండుటెండల్లో పండు వెన్నెల్లా ఆనందాన్ని కలిగించే అనుభూతి కోసం ఎవరు మాత్రం ఎదురు చూడరు మరి! ఫలరాజు అంటే ఒక్కరేనా, యువరాజులు, సామంత రాజులు, జమీందార్లూ ఇలా ఓ పరివారమే మనల్ని పలకరిస్తుంది. అల్ఫాన్సో, దశ్‌హరి, చౌంసా, బంగినపల్లి ఇలా ఒక్కో రకానికీ ఒక్కో పేరూ, ప్రత్యేకతా! అసలు వాటికి ఆ పేర్లు ఎలా వచ్చాయి, ఎవరు పెట్టారు అన్న సంగతులు ఆద్యంతం ఆసక్తికరం!

మామిడి పండు ప్రపంచ ప్రసిద్ధి చెందిందే అయినా భారతదేశంలో మాత్రం దాని అభిమానులు చాలా ఎక్కువ. ఒక్క మన దగ్గరే దాదాపు 1500 రకాల మామిడి పండ్లు పండుతున్నాయి. మనం ఏటా 25 మిలియన్ మెట్రిక్ టన్నుల పండ్లను ఉత్పత్తి చేస్తున్నాం. ఇది ప్రపంచంలోనే అత్యధికం. భూమ్మీద పండుతున్న మామిడి పండ్లలో 45 శాతం వాటా భారత్‌దే. ఇంత ప్రాధాన్యం ఉన్న ఈ పండులో కొన్ని రకాలు మరింత ప్రాచుర్యం పొందాయి. వాటికి పేర్లు అవి పండే ప్రాంతాన్ని, పెంచిన వ్యక్తులను, వాటి రంగు రుచులను బట్టి వచ్చాయి. అందుకే ఒక్కో పేరూ ఒక్కో పండంత ప్రత్యేకం!

**అల్ఫాన్సో.. ఓ పోర్చుగీస్ జనరల్!:** భారతదేశంలో వ్యాపారం కోసం వచ్చిన విదేశీయుల్లో పోర్చుగీసు వాళ్లు ప్రప్రథములు. గోవా రాష్ట్రంలో వీరు ఎక్కువగా కాలనీలు నిర్మించుకుని నివసించారు. ఆ సమయంలోనే భారత్‌లో మామిడి పండ్లు వాళ్లను అమితంగా ఆకట్టుకున్నాయి. దీంతో వారు అంటుకట్టే విధానంలో రకరకాల మామిడి పండ్లను పండించడాన్ని ప్రారంభించారు. ఐరోపాలో పండేందుకు వీలుగా వీటిలో మార్పులు చేర్పులు చేశారు. అలా సృష్టించిన వాటిలో ఒక రకమే అల్ఫాన్సో. మంచి సువాసన, రంగు, ముక్కలు తరగడానికి వీలుగా ఉండే గుజ్జు దీని ప్రత్యేకతలు. ఇక, భారత్‌తోపాటు ఇతర ఆసియా దేశాల్లో పోర్చుగీసు కాలనీలు ఏర్పడటంలో కీలక పాత్ర పోషించిన గవర్నర్ అల్ఫాన్సో అల్‌బుకర్క్ పేరు మీదుగా దీనికి అల్ఫాన్సో మామిడిగా నామకరణం చేశారు. భారత్‌తోపాటు వివిధ దేశాల్లో చాలామంది ఇష్టపడే అల్ఫాన్సో ఖరీదైన మామిడి రకాల వరుసలో ఉంటుంది.

**తోతాపురి..చిలుక ముక్కు!:** మామిడి పండ్లలో మనకు సుపరిచితమైన రకాల్లో తోతాపురి తప్పకుండా ఉంటుంది. ఎక్కడ మామిడి పండ్లు ఉన్నా అక్కడ తోతాపురి రకం కనిపించకుండా ఉండదు అనేంతగా మన దగ్గర ఆ రకం పండ్లు దొరుకుతాయి. అయితే ఎరుపు ఆకుపచ్చల కలయికగా ఉండే ఈ పండుకు ఆ పేరు దాని ఆకృతి వల్లే వచ్చింది. హిందీలో తోతా అంటే చిలుక. ఈ పండు అచ్చం చిలుక ముక్కులా చివర్లో వంకర తిరిగి ఉంటుంది కనుక ఈ పండుకు చిలుక ముక్కు లేదా చిలుక ముఖం పండు అని పిలుస్తారు. కన్నడనాట గినిమూతి (చిలుకమూతి) మామిడి కాయగా పిలుస్తారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ఇది ఎక్కువగా పండుతుంది. ఇక, కర్ణాటకలో విరివిగా పండే బాదామి రకం పండ్లకు కూడా దాని బాదం గింజ ఆకృతిని బట్టే ఆ పేరు వచ్చిందట.

**సింధ్‌లో పండే సింధ్రీ!:** సింధ్రీ రకం మామిడి పండుకు అది పండే ప్రాంతాన్ని బట్టి పేరు వచ్చింది. స్వతంత్రం రావడానికి ముందు మనదేశంలో భాగంగా ఉన్న సింధ్ ప్రాంతంలో ఈ పండు పండేదట. ప్రస్తుతం సింధ్ పొరుగు దేశం పాకిస్థాన్‌లో ఉంది. ఒక రకమైన సువాసనతో, తీపిలోనే చిరు వగరు కలగలిపిన రుచితో ఉంటుందీ పండు. ఖరీదైన మామిడి పండ్లలో ఒక రకం ఇది. ఇక, దాదాపు ఇదే తరహా పేరుతో మన దగ్గర సింధూరి పండు పండుతుంది.



సిందూర వర్ణంలో ఉండే దీని గుజ్జును, చెక్కును బట్టి దీనికి సింధూరి అనే పేరును పెట్టారట. తెలుగు రాష్ట్రాలతోపాటు కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో బాగా పండుతుంది.

**చౌంసా.. ఓ విజయం!:** మొఘల్ రాజు హుమాయూన్‌కీ, షేర్‌షా సూరికీ మధ్య బిహార్‌లోని చౌంసా అనే ప్రాంతంలో 1539లో యుద్ధం జరిగింది. ఇందులో షేర్ షా హుమాయూన్‌ని ఓడించాడు. ఆ విజయానికి గుర్తుగా ఆ ప్రాంతంలో పండే తనకిష్టమైన అమిత తీపి రకం మామిడి పండుకి చౌంసా అని పేరు పెట్టాడట షేర్ షా. ఆ విధంగా ఓ విజయానికి గుర్తుగా ఈ పండుకి పేరు ఏర్పడిందన్నమాట. బిహార్, ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో అధికంగా పండే ఇవి దేశమంతా అందుబాటులో ఉంటాయి.

**దశ్‌హరి.. ఓ ఊరి పేరు!:** మనకు బాగా తెలిసిన దశ్‌హరి మామిడి పండు ఉత్తర్‌ప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించింది. లక్నో నగరం దగ్గరి దశ్‌హరి గ్రామంలో తొలుత ఈ పండు పండింది. ప్రత్యేక రుచి కలిగిన ఈ మామిడి పండును అంటుకట్టడం ద్వారా సృష్టించాడు ఆ ప్రాంతపు జమీందారు అబ్దుల్ హమీద్ ఖాన్ కాందహారీ. ఆయన



మంచి వ్యవసాయవేత్త. ఎన్నో రకాలైన చెట్లు హమీద్ వ్యవసాయ క్షేత్రంలో ఉండేవి. అందుకే లక్నో నవాబు ఉండే ప్యాలెస్‌లోని తోటల్లోనూ పెంచేవారట. రాజులు అమితంగా వీటిని ప్రేమించడంతో బాగా పేరొచ్చింది. అక్కడినుంచి ఇవి దేశం మొత్తం మీదా మామిడి రకాల్లో ప్రత్యేక స్థానాన్ని సంపాదించాయి. తొలిచెట్టు దశ్‌హరి నుంచే వచ్చింది కాబట్టి ఆ పండుకు దశ్‌హరి అనే పేరే స్థిరపడిపోయింది. తెలుగు రాష్ట్రాల్లో బాగా ఫేమస్ అయిన బంగినపల్లి మామిడి పండు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నంద్యాల జిల్లాలోని బనగానపల్లి అనే గ్రామానికి చెందిన రకం. ఆ ఊరి పేరు మీదుగానే దానికా పేరు వచ్చిందన్నమాట!

**లంగ్డా.. ఓ వ్యక్తి!:** మామిడి పండ్లలో పాలలాంటి వాసనతో ఉండే లంగ్డా రకం కూడా చాలామందికి ఇష్టం. హిందీలో కుంటివాడు అని అర్థం వచ్చే ఈ చిత్రమైన పేరు వెనుక ఒక కథ ఉంది. 250–300 సంవత్సరాల క్రితం ఉత్తర్‌ప్రదేశ్‌లోని వారణాసిలో ఒక రైతు తోటలో మొట్టమొదట ఈ చెట్టు ఉండేదట. ఎంతో జాగ్రత్తగా తన మామిడి తోటను చూసుకునే వాడట ఆ రైతు. అందులో కాసిన వాటిలో, ఈ రకం ప్రత్యేకంగా ఎంతోమందిని ఆకట్టుకున్నాయి. ఇక, ఆయన ఏదో సమస్య వల్ల కుంటుతూ నడిచేవాడట. దీంతో ఆ రైతు తోటలోవి అని చెప్పడానికి లంగ్డా ఆమ్ అని చెప్పేవారట. ఆ తర్వాత ఈ చెట్టు బిహార్‌తోపాటు తెలంగాణ తదితర దక్షిణాది రాష్ట్రాలకు పరిచయమైంది.

## కాఫీని రోజూ అతిగా సేవిస్తున్నారా..?

**మోతాదుకు మించితే ఏం జరుగుతుంది..? ఎన్ని కప్పుల కాఫీ తాగాలి..?**




రోజూ ఉదయం నిద్ర లేచిన వెంటనే చాలా మంది కాఫీని సేవిస్తుంటారు. ఉదయం బ్రేక్ ఫాస్ట్ చేసిన తరువాత నుంచి మొదలుకొని రోజంతా నాలుగైదు కప్పుల కాఫీ తాగనిదే చాలా మందికి తృప్తిగా అనిపించదు. అయితే కాఫీని తాగడం వల్ల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్న మాట వాస్తవమే అయినప్పటికీ కాఫీని మరీ మోతాదుకు మించి తాగకూడదు. కాఫీని అతిగా సేవించడం వల్ల మన ఆరోగ్యానికి హాని కలుగుతుంది. కాఫీ సేవిస్తే టైప్ 2 డయాబెటిస్, పార్కిన్సన్స్ వంటి వ్యాధులు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. కానీ మోతాదుకు మించి కాఫీని తాగడం వల్ల అనేక దుష్పరిణామాలను ఎదుర్కోవాల్సి వస్తుంది. కాఫీ మన నాడీ మండల వ్యవస్థపై నేరుగా ప్రభావం చూపిస్తుంది. దీంతో ఆందోళన, కంగారు, ఒత్తిడి వంటి సమస్యలు వస్తాయి.

గుండె ఆరోగ్యం దెబ్బ తినే అవకాశం..: కాఫీని మోతాదుకు మించి సేవిస్తే అది నిద్రపై ప్రభావాన్ని చూపిస్తుంది. రాత్రి పూట త్వరగా నిద్ర పట్టదు. నిద్రలేమి సమస్య వచ్చే అవకాశం ఉంటుంది. మన శరీరంలో కెఫీన్ మోతాదు అధికమైతే గుండె కొట్టుకునే వేగం పెరుగుతుంది. ఇది గుండె ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంది. కాఫీ మోతాదుకు మించితే జీర్ణాశయంలో యాసిడ్ల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో గుండెల్లో మంట,పొట్టలో అసౌకర్యంవంటిసమస్యలు ఏర్పడు తాయి. అలాగే కాఫీ సహజసిద్ధమైన లాక్సేటివ్‌గా పనిచేస్తుంది. ఇది సున్నితమైన జీర్ణాశయం ఉన్నవారిలో విరేచనాలను కలగజేస్తుంది. కాఫీలో ఉండె కెఫీన్ మన శరీరంలో అధికంగా చేరితే బీపీ పెరుగుతు ంది. ఇది దీర్ఘకాలంలో హైబీపీ సమస్యకుదారి తీస్తుంది.దీంతో గుండె ఆరోగ్యం దెబ్బతిని హార్ట్ ఎటాక్ కూడావచ్చే ప్రమాదంఉంటుంది.

డీహైడ్రేషన్‌కు అవకాశం..: కాఫీ డైయురెటిక్‌గా పనిచేస్తుంది. ఇది మూత్రం ఉత్పత్తిని పెంచుతుంది. దీంతో శరీరంని నీరు త్వరగా బయటకు పోతుంది. ఫలితంగా డీహైడ్రేషన్ బారిన పడతారు. కనుక కాఫీని అధికంగా తాగకూడదు. కాఫీ తాగడం వల్ల మూడ్ మారుతుంది. ఉత్తేజంగా మారుతారు. యాక్టివ్‌గా పనిచేస్తారు. అయితే కేవలం ఒక కప్పు కాఫీ తాగితేనే ఈ ప్రయోజనాలు కలుగుతాయి. మోతాదుకు మించి కాఫీ సేవిస్తే దీనికి శరీరం రివర్స్‌లో పనిచేస్తుంది. అంటే శక్తి మొత్తం కోల్పోయినట్లు అవుతారు. నీరసం, అలసట వస్తాయి. ఏ పనిచేయలేకపోతారు. కనుక కాఫీని అధికంగా తాగుతున్న వారు ఈ విషయాన్ని కూడా దృష్టిలో పెట్టుకోవాల్సి ఉంటుంది. కాఫీని మోతాదులో సేవిస్తే తలనొప్పి నుంచి ఉపశమనం పొందవ చ్చు. కానీ అధికంగా సేవిస్తే మాత్రం తలనొప్పి ఎక్కువవుతుంది.

ఎంత మోతాదులో..?: కాఫీని రోజూ ఎంత మోతాదులో సేవించాలి.. అని చాలా మంది సందేహం వ్యక్తం చేస్తుంటారు. కాఫీ రోజుకు 2 కప్పులకు మించకూడదు. ఒక కప్పు కాఫీ తాగితే మనకు సుమారుగా 200 మిల్లీగ్రాముల మేర కెఫీన్ లభిస్తుంది. నిపుణులు చెబుతున్న ప్రకారం మనకు రోజుకు 400 మిల్లీగ్రాముల మేర కెఫీన్ సరిపోతుంది. అందువల్ల రోజుకు 2 కప్పుల కాఫీని సేవిస్తే చాలు. అంతకు మించితే అనేక దుష్పరిణామాలను ఎదుర్కోవాల్సి ఉ ంటుందని వైద్యులు చెబుతున్నారు.

## మెడ నల్లగా మారుతుందా?



వేసవిలో బయట పనులు చేసేవారి మెడ నల్లగా మారిపోతుంటుంది. దీనికి అనేక కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా మెడను సరిగ్గా శు భ్రం చేయకపోవడం వల్ల, శరీరంలో ఐరన్ తగ్గడం వల్ల మెడ నల్లగా మారుతుంది. స్థూలకాయం పెరగడం, ఇన్సులిన్ రెసిస్టెన్స్, జన్యుప రమైన కారణాలు, పీసీఓడీ సమస్య, పెర్ఫ్యూమ్ ఎక్కువగా వాడడం వల్ల అలర్జీలు, డయాబెటిస్, హైపో థైరాయిడిజం వల్ల కూడా మెడ నల్లబడుతూ ఉంటుంది. వేసవిలో వచ్చే ఈ సమస్యను ఇలా నివారించుకోవచ్చు. వేసవిలో మెడ నలుపును పోగొట్టుకోవాలంటే మెడపై స్కార్ఫ్‌తో కప్పుకోవాలి. ఒక గిన్నెలో టూత్‌పేస్ట్ తీసుకొని దానికి కొన్ని చుక్కల నిమ్మరసం వేసి బాగా కలపాలి. ఇప్పుడు ఈ పేస్ట్‌ని మెడలోని నల్లటి భాగంలో బాగా రాయాలి. 10 నిమిషాల పాటు అప్లై చేసుకుని, ఆపై శుభ్రమైన నీటితో మెడను కడగాలి. వారానికి రెండు సార్లు ఇలా అప్లై చేయడం వల్ల మెడ ముదురు రంగు పోతుంది. ఒక చెంచా శనగపిండిని తీసుకుని, దానికి చిటికెడు పసుపు వేసి, ఒక చెంచా పెరుగు వేసి బాగా కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ పేస్ట్‌ను మెడపై అప్లై చేసి 20 నిమిషాల పాటు అలాగే ఉంచాలి. 20 నిమిషాల తర్వాత, టవల్ లేదా మెత్తటి వస్త్రంతో మెడను శు భ్రంగా తుడవాలి. ఈ పేస్ట్‌ని వారానికి రెండు సార్లు అప్లై చేయడం వల్ల చర్మం రంగు మెరుగవుతుంది. యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో కూడిన కలబంద జెల్‌ను మెడకు పట్టించి కొంతసేపు మసాజ్ చేయాలి. ఈ జెల్‌ను రాత్రి పూట రాసుకుంటే మంచిది. రాత్రంతా మెడపై జెల్ వదిలి ఉదయం కడగాలి.

## రోజూ కొర్రలను ఆహారంలో భాగం చేసుకుంటే

# కలిగే అద్భుతమైన ప్రయోజనాలు

ఆరోగ్యం పట్ల శ్రద్ధ పెరుగుతున్న చాలా మంది పోషకాలు కలిగే ఉ ండే ఆహారాలను తినేందుకు ఆసక్తిని చూపిస్తున్నారు. అందులో భాగంగానే చాలా మంది మిల్లెట్లను ఆహారంలో భాగం చేసుకుంటున్నారు. వీటినే చిరు ధాన్యాలు లేదా సిరి ధాన్యాలు అని కూడా పిలుస్తారు. మిల్లెట్లను తినడం వల్ల ఎంతగానో ప్రయోజనం ఉంటుందని పోషకాహార నిపుణులు, ప్రకృతి వైద్య నిపుణులు చెబుతుండడంతో మిల్లెట్లకు డిమాండ్ బాగానే పెరిగింది. మిల్లెట్లతో చేసిన అనేక ఆహారాలు, తినుబండారు, బిస్కెట్లు వంటివి కూడా మనకు అందుబాటులో ఉంటున్నాయి. అయితే మిల్లెట్లలో వేటికవే అనేక ప్రత్యేకతలను కలిగి ఉన్నా చాలా మంది తింటున్న వాటిలో కొర్రలు ముఖ్య పాత్ర పోషిస్తాయి. మన పూర్వీకులు కొర్రలను అధికంగా తినేవారు. కొర్రలను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ప్రయోజనాలను పొందవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

**అనేక పోషకాలు..:** కొర్రలలో అనేక పోషకాలు ఉంటాయి. వీటిల్లో ఉండే కార్బోహైడ్రేట్లు మన శరీరానికి శక్తిని అందిస్తాయి. కొర్రలలో ఉండే ప్రోటీన్లు కండరాలకు శక్తిని అందించి కండరాలు నిర్మాణం అయ్యేలా చూస్తాయి. కొర్రల్లో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఆకలిని నియంత్రిస్తుంది. షుగర్, కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. కొర్రలలో నియాసిన్, థయామిన్, రైబోఫ్లేవిన్ అనే పలు రకాల బి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. ఐరన్, మెగ్నిషియం,



ఫాస్ఫరస్, పొటాషియం, క్యాల్షియం, జింక్, మాంగనీస్ వంటి మినరల్స్ కూడా కొర్రల్లో సమృద్ధిగా ఉంటాయి. ఇవన్నీ మన శరీరంలో జీవక్రియలు సరిగ్గా నిర్వహించేందుకు దోహదం చేస్తాయి.

**డయాబెటిస్, గుండె జబ్బులకు..:** కొర్రల గ్లైసీమిక్ ఇండెక్స్ (జీఐ) విలువ చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల కొర్రలను తింటే రక్తంలో చక్కెర స్థాయిలు అమాంతం పెరగవు. పైగా వీటిల్లో ఉండే ఫైబర్ షుగర్ లెవల్స్‌ను తగ్గిస్తుంది. కనుక డయాబెటిస్ ఉన్నవారు కొర్రలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. కొర్రలలో ఉండే ఫైబర్ చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్)ను తగ్గిస్తుంది. మంచి కొలెస్ట్రాల్ (హెచ్డీఎల్)ను పెంచుతుంది. దీంతో బీపీ, కొలెస్ట్రాల్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూస్తుంది. కొర్రలలో అధికంగా ఉండే ఫైబర్ కడుపు నిండిన భావనను కలిగిస్తుంది. ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది.

**ఎముకల దృఢత్వానికి..:** కొర్రలలో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. మలబద్దకాన్ని తగ్గిస్తుంది. మలబద్దకం ఉన్నవారు రాత్రి పూట కొర్రలను తింటుంటే ఎంతో మేలు జరుగుతుంది. కొర్రలలో ఫినోలిక్ సమ్మేళనాలు, ఫ్లేవనాయిడ్స్, టానిన్స్ అనే యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఫలితంగా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు. కొర్రలలో క్యాల్షియం కూడా అధికంగానే ఉంటుంది. ఇది ఎముకలను బలంగా మారుస్తుంది. ఎముకలు విరిగి ఉన్నవారు కొర్రలను ఆహారంలో భాగం చేసుకుంటే ఎముకలు త్వరగా అతుక్కునేలా చేయవచ్చు. ఇలా కొర్రలను తింటే అనేక అద్భుతమైన లాభాలను పొందవచ్చు.

## తాటి ముంజెల్లో మేటి పోషకాలు



ఎటువంటి రసాయనాలు లేకుండా సహజసిద్ధంగా తియ్యని రుచిని ఇచ్చే తాటిముంజెల్లో ఆరోగ్యపోషకాలు ఎక్కువగా ఉంటాయి. తాటి ముంజెల్లో విటమిన్ బి–7, విటమిన్–కె, కరిగే ఫైబర్, పొటాషియం, కాల్షియం, విటమిన్–ఎ, విటమిన్–సి, విటమిన్–డి, జింక్, ఐరన్, పోషకాలు ఉంటాయి.నీటిశాతం ఎక్కువగా ఉ ండటం వల్ల వేసవిలో వడదెబ్బ తగలకుండా వుంటుంది. శరీర ఉ ష్ణోగ్రతను తగ్గించి శరీరాన్ని చల్లబరుస్తాయి. డీహైడ్రేషన్ బారిన పడకుండా చేస్తాయి.వీటిలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. రక్తపోటు, గుండె ఆరోగ్యాన్ని నియంత్రించడంలో సహాయపడుతుంది. శరీరంలోని హానికరమైన వ్యర్థాలను తొలగించడంలో అద్భుతంగా పనిచేస్తాయి. వేసవిలో క్రమం తప్పకుండా తీసుకుంటే కాలేయ సంబంధిత సమస్యలు తగ్గుతాయి. తాటి ముంజలు తినడం వల్ల చెడు కొలెస్ట్రాల్ పోతుంది. మంచి కొలెస్ట్రాల్ పెరుగుతుంది. వీటిలోని పోషకాలు జీర్ణ సమస్యలను తగ్గిస్తాయి. వేసవిలో ఎండ వల్ల వచ్చే వికారం, వాంతులు రాకుండా ఉంటాయి. మహిళల్లో రొమ్ము క్యాన్సర్ అవకాశాలను బాగా తగ్గిస్తాయి. వేసవిలో వచ్చే చికున్ గున్యాను నివారిస్తాయి.్న శరీరాన్ని చల్లగా ఉంచుతాయి. శరీరంలోని అధిక బరువును తగ్గించడంలో ఎంతగానో సహకరిస్తాయి.

## అగస్టు 31న జరిగే ఛలో సెక్రటేరియట్‌లో వేలాదిగా పాల్గొనండి..

### జాతీయ మాలమహానాడు.. తెలంగాణ హనుమకొండ జిల్లా అధ్యక్షులు పనికల శ్రీనివాస్




సాయి... ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

రోస్టర్ విదానంపై మాలలకు విద్యా, ఉద్యోగాలల్లో జరుగు తున్న అన్యాయంపై ఛలో సెక్రటరియట్ కార్యక్రమాన్ని ఆగస్టు 31న నిర్వహిస్తున్నట్లు జాతీయ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు పనికిల శ్రీనివాస్ తెలిపారు.ఇరవై లోపు రెండు రోస్టర్ పాయింట్స్ కేటాయించాలి.తెలంగాణ ప్రభుత్వం కక్షపూరిత విదానాల్ని మానుకోవాలి అని డిమాండ్ చేశారు.ప్రతి మాల విద్యార్థి, యువకుల భవిష్యత్తు సమస్య, నిర్లక్ష్యంగా మాలలుం టే జాతి అంతరిఃచిపోతుంది. అందరు ఏకమవ్వాలి, సెక్రటేరి యట్ ను దిగ్భందించాలని నేతలు పిలుపునిచ్చారు. హనంకొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న మండల గ్రామా లాలలో ఉన్న మాల ప్రజానీకం ఒక్కసారి ఆలోచించండి.మన పిల్లల భవిష్యత్తు ఆగమయ్య పరిస్థితి వచ్చింది అసలు మాల జాతి మనుగడకే ముప్పు ఏర్పడింది మనం కష్టపడి గెలిపించుకున్న ఈ గవర్నమెంట్ ఏ మన నెత్తిన కాలేసి పాతాళానికి తొక్కేసిం ది.మన పిల్లల కు కాలేజీలో సీట్లు గాని గవర్నమెంట్ పథకాలలో లబ్ధి గానీ ఉ ద్యోగస్తులకు ప్రమోషన్స్ గాని వచ్చే పరిస్థితి లేదు . కావాలనే ఈ గవర్నమెంట్ మనల్ని నిర్వీర్యం చేస్తున్నారు కావున హనుమ కొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న మాల ముద్దు బిడ్డలంద రూ ఐక్యతతో డిసెంబర్ 31న సెక్రటేరియట్ ముట్టడిని దిగ్వి జయంగా పూర్తి చేయాలని ప్రతి ఇంటి నుండి ఇద్దరు లేదా ముగ్గురు తప్పనిసరి హాజరై మన మెజారిటీ ఏందో (మన సత్తా ) ఈ గవర్నమెంట్ కు తెలిసేలా చేయాలని మిమ్మల్ని అందరిని కోరుకోవడం జరిగిం ది.

చేతిలో స్మార్ట్ ఫోన్ ఉన్న ప్రతి ఒక్క మాల బిడ్డను నేను కోరుకునేది ఒక్కటే మీ స్మార్ట్ ఫోన్ కు పని కల్పించండి సోషల్ మీడియాలో డిసెంబర్ 31 జరగబోయే సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేయండి ప్రతి ఇంటికి ఈ మెసేజ్ పోయేలా యూట్యూబ్లో కానీ ఇంస్టాగ్రామ్ లో గాని మీకు తెలిసిన అన్ని ఎలక్ట్రానిక్ డివైస్లలో వాట్సాప్ లలో ప్రచారం చేయండి దయచేసి నా మాల విద్యార్థులారా మీరు తలుచుకుంటే సాధ్యం కానీ ఏదీ ఉండదు . కావున మనసుపెట్టి మన జాతి మనుగడను కాపాడే ప్రయత్నం చేయండి..ఈ యొక్క కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు బొల్లం రామ్ కుమార్ యూత్ అధ్యక్షులు ఉసిల్ల ఉదయ్ గౌరవ సలహా దారుడు సాధు కుమారస్వామి రాష్ట్ర నాయకులు సంపతి రఘు వరంగల్ జిల్లా నాయకుడు శీదుల విష్ణు కుమార్‌లు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో ఘనంగా బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు.. ఆసుపత్రిలో పండ్ల పంపిణీ..



ప్రత్యక్ష సాక్షి, సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణంలో బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్ నాయకులు కార్యకర్తలతో కలిసి సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో కేక్ కట్ చేసి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రజా సేవే లక్ష్యంగా సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమంతో నిర్వహించడం జరిగిందని నాయకులు తెలిపారు.

ఈ సందర్భంగా బీజేపీ మండల అధ్యక్షులు కందుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్ లు మాట్లాడుతూ గొట్టిముక్కుల సురేష్ రెడ్డి పార్టీ కోసం నిరంతరం కష్టపడుతూ, కార్యకర్తలకు అండగా నిలుస్తూ, పార్టీ బలోపేతం కోసం అంకితభావంతో పనిచేస్తున్న నాయకులు అని కొనియాడారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలను సమన్వయం చేయడంలో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడంలో ఆయన చేసిన సేవలు అభినందనీయమన్నారు.

సురేష్ రెడ్డి పార్టీ కోసం ఎన్నో సందర్భాల్లో కష్టనష్టాలను లెక్కచేయకుండా పనిచేస్తూ, నాయకులు, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు.అనంతరం నాయకులు, కార్యకర్తలు గొట్టిముక్కుల సురేష్ రెడ్డి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో కొనసాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల కార్తీక్ యాదవ్,మండల ప్రధానకార్యదర్శులు కోట నాగేశ్వరావు, కొల్లూరి సంతోష్ కుమార్, కిసాన్ మోర్చా అధ్యక్షులు మెండే శంకరయ్య, యువ మోర్చా అధ్యక్షులు కొమ్మిడి రాజేందర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు మల్క భాగ్యలక్ష్మి,ఓబీసీ మోర్చా అధ్యక్షులు వడ్లకొండ మహేష్ గౌడ్,ఎస్టీ మోర్చా మానుపటి బాలకృష్ణ,యువ నాయకులు ఉషణ అన్వేష్ యాదవ్,ఎర్రం సంతోష్ రెడ్డి, నల్లవెల్లి శంకర్,కనుకుంట్ల జోగేందర్,దాసరి పూర్ణ చందర్,అబ్బోజు రాజా నందం, నూనే మహేష్ పటేల్, వారికిల్లా నాగభూషణం,శేఖర్ మాస్టర్, పర్శరాములు, కరెంగుల హరీష్, ఆకుల లక్ష్మణ్, నేరెళ్ల శ్రీనివాస్, సుబ్బని సురేష్, మీస మహేందర్ తదితరులు పాల్గొన్నారు....

## పర్యావరణ పరిరక్షణ మొక్కలు నాటే కార్యక్రమం..

### మెట్‌పల్లి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్




డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి వన మహోత్సవం లో భాగంగా మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్ మెట్‌పల్లి పట్టణంలోని 8వ వార్డులో మొక్కలను నాటినారు కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటి వాటి సంరక్షణకు చర్యలు తీసుకుంటామని సూచించారు పట్టణంలో పచ్చదనం పెంపొందించేందుకు కృషి చేస్తామని తెలిపినారు రోడ్ డివైడర్లలో మొక్కలు నాటే కార్యక్రమం అత్యంత ఘనంగా నిర్వహించబడింది పర్యావరణ పరిరక్షణను ప్రోత్సహించడం మరియు పట్టణాన్ని పచ్చదనంతో కళకళలాడించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నునుగొండ నరేష్ నాయకులు గజం రవి ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు ముజీబ్ మహిళలు పాల్గొన్నారు

## ఈనెల 22 23 తేదీల్లో తెలంగా ణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో.. కాకతీయ సకల కలల జాతర ఉత్సవాలు నిర్వహిస్తున్నాం..

### తెలుగు ఉభయ రాష్ట్రాల సంక్షేమ మండలి అధ్యక్షులు.. విశిష్ట కళాసేవ రత్న పురస్కార గ్రహీత.. ఈగ మల్లేశం



సాయి ప్రత్యక్ష సాక్షి వరంగల్ బ్యూరో చీఫ్

తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యం తో, జే.బీ. కల్చరల్ ఆర్ట్ సొసైటీ (వరంగల్) ఆధ్వర్యంలో ఈ నెల 22, 23 తేదీలలో హనుమ కొండ పబ్లిక్ గార్డెన్ లోని నేరెళ్ల వేణుమాధవ్ కళా ప్రాంగణంలో "ఓరుగల్లు జానపదాల స్వరాల ఝల్లు – కాకతీయ సకల కళల జాతర ఉత్సవాలు–2026" ఘనంగా జరగనున్నాయి.ఈ ఉత్సవాలకు తెలుగు ఉభయ రాష్ట్రాల కళాకారుల సంక్షేమ మండలి అధ్యక్షులు మరియు విశిష్ట కళా సేవ రత్నా పుర స్కార గ్రహీత, కేంద్ర ఖాదీ మరియు చిన్న పరిశ్రమల పూర్వ డైరెక్టర్ ఈగ మల్లేశం ముఖ్య అతిథులుగా హాజరు కానున్నారు.ఈ కార్యక్రమానికి సంబంధించిన అధికారిక పోస్టర్ ను విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడు తూ,కళాకారులను ప్రోత్సహిం చడానికి మరియు ఓరుగల్లు సాంస్కృతిక వైభ వాన్ని చాటి చెప్పడానికి ప్రజలు, కళాకారులు, కళాభిమానులు ఈ ఉత్సవాలలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి ఓరుగల్లు ఘన కీర్తిని చాటి చెప్పాలని పిలుపునిచ్చారు.

## జనసేన తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా మూల హరీష్ గౌడ్

లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని



పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం రచ్చపల్లి గ్రామానికి చెందిన జనసేన నాయకుడు మూల హరీష్ గౌడ్ జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్ర అధికార ప్రతినిధిగా ఎన్నికయ్యారు. పార్టీ అధినాయకత్వం ఆయనను రాష్ట్ర అధికార ప్రతినిధిగా నియమించడంతో రచ్చపల్లి గ్రామంతో పాటు ధర్మారం మండల జనసేన శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది. మూల హరీష్ గౌడ్ గతంలో పెద్దపల్లి పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యుడిగా, రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జ్‌గా, తెలంగాణ రాష్ట్ర యువత కార్యదర్శిగా పార్టీకి సేవలందించారు. అలాగే 2019లో ధర్మారం మండలం జెడ్పీటీసీగా పోటీ చేసి ప్రజల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పార్టీ దృష్టికి తీసుకెళ్తున్న ఆయనకు రాష్ట్ర స్థాయిలో కీలక బాధ్యతలు అప్పగించడంపై జనసేన నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు. రాష్ట్ర అధికార ప్రతినిధిగా పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు ప్రజా సమస్యలను బలంగా వినిపించే అవకాశం హరీష్ గౌడ్‌కు లభించిందని పలువురు పేర్కొన్నారు. ఆయనకు జనసేన నాయకులు, కార్యకర్తలు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## సుల్తానాబాద్‌లో ఘనంగా వరలక్ష్మీ వ్రతం వేడుకలు..

ప్రత్యక్ష సాక్షి , సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా దేవాలయాల్లో అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు... భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు, ఉదయం నుండి మహిళలు సాంప్రదాయ దుస్తులతో ముస్తాబై ఇళ్లను పూలతో అలంకరించి, వరలక్ష్మి వ్రతం పూజలో పాల్గొన్నారు, ప్రత్యేక పూజలు చేశారు, మహిళలు ఒకరికొకరు వరలక్ష్మీ వ్రతం శుభాకాంక్షలుతెలియజేసుకున్నారు.



## రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపిన ఉపసర్పంచ్ సూచిత-వరుణ్ గౌడ్..



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

పెద్దపల్లి జిల్లా మంథని మండలం సూరయ్య పల్లె,మీదుగాకాకర్లపల్లి, రామకృష్ణాపూర్, సీతంపల్లి వరకు రూ. 29కోట్ల94లక్షల రూపాయలతో బిటి రోడ్డుకు నిధులు మంజూరు చేసి బీటి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి సూరయ్యపల్లి గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్న రాష్ట్ర మంత్రి దుద్దిల్ల.శ్రీధర్ బాబు,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబులకు సూరయ్యపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఆరెల్లి సూచిత వరుణ్ గౌడ్, కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో రైతులకు ఎంతో ఉ పయోగకరంగా ఉండే మూడు మెటల్ రోడ్లు మంజూరు చేయాలని,రైతులకు రవాణా సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కోరడం జరిగిందన్నారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఈ రోడ్లకు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశామని ఆయన పేర్కొన్నారు.రోడ్డు వెడల్పు కార్యక్రమంలో భాగంగా సూరయ్యపల్లి గ్రామ ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

## వాసవి దేవాలయంలోసామూహిక కుంకుమ పూజ కార్యక్రమం

డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వరలక్ష్మి శుక్రవారం సందర్భంగా వాసవి దేవాలయంలోసామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మైలారపు రాంబాబు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది..

ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎల్మి రవి కోశాధికారి దొంతుల లక్మినారాయణ దేవాలయ అధ్యక్షులు చాడ సురేష్ వాసవి గార్డెన్ అధ్యక్షులు కోట కిరణ్ కుమార్ చిటిమెళ్ళి శ్రీనివాస్ చింత లవకుమార్ పడిగిల శివ కట్కం నరేష్ పిపరి చక్రధర్ చీలమంతుల శివ నరేందుల రవి రాగల సాయిరాంహౌహౌమహిళలు పాల్గొన్నారు.




## శ్రావణ శుక్రవారం భక్తులతో పోటెత్తిన ఆలయం..



లక్ష్మణ్ ప్రత్యక్ష సాక్షి మంథని

శ్రావణ మాసం వచ్చే శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని మంథని పట్టణంలోని శ్రీ మహాలక్ష్మి ఆలయం భక్తులతో కళకళలాడింది. ఉ దయం 4 గంటల నుండి భక్తులు అమ్మవారిని దర్శించుకుని పునీతులయ్యారు. ఉదయం నాలుగు గంటలకు అమ్మవారికి అభిషేకం, 6 గంటలకు అర్చన అనంతరం అమ్మవారిని అలంకరించారు. భక్తుల సౌకర్యం అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ప్రధాన అర్చకులు మారుపాక ప్రశాంత్ శర్మ తెలిపారు. అలాగే ఆలయ ప్రాంగణంలో శ్రీ వరలక్ష్మీ వ్రతం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా భక్తులు పాల్గొని వ్రత కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన తెలిపారు.

## త్రిశక్తి అమ్మవార్లకు పంచామృత అభిషేకం కుంకుమార్చన కార్యక్రమం..



డి సుధాకర్ ప్రత్యక్ష సాక్షి మెట్‌పల్లి టౌన్

జగిత్యాలజిల్లా మెట్‌పల్లి పట్టణంలో వరలక్ష్మి వ్రతం సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలో శుక్రవారం త్రిశక్తి దేవాలయంలో త్రిశక్తి అమ్మవార్లకు పంచామృత అభిషేకములు అర్చనలు జరిగిన అనంతరం సామూహిక కుకుమార్చనలో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు అనంతరం తీర్థప్రసాదహౌహౌకార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు ధ్యావన పెల్లిహౌహౌరాజారాం కమిటీ సభ్యులు మహిళలు భక్తులందరికీ త్రిశక్తి ఆలయ కమిటీ సగులు పాల్గొన్నారు

printed,published and owned by Kandukuri Parameshwar Rao, printed at Rimsha printers,. H .no 5-16/1, Algunoor,Mandal Thimmapur, Dist Karimnagar (TS) place of Publication H.NO.1-2-31/4/B/1 krishna nagar jagital dist(TS).cell no.99892 88546, Editor K.Parameshwar rao. RNI No.APTEL/2011/38267. kprao1961@gmail.com